V-20

**ENTRANCE EXAMINATION 2011**

# M.A. TELUGU

**Time: 2 Hours** **Max.Marks.100**

**HALL TICKET NO.**

1. Enter your Booklet Code and Hall Ticket Number in the appropriate space provided above and on the OMR answer sheet also without fail.

2. Candidates are prohibited from writing their names or any distinctive mark religious or any other type leading to disclosure of their identity in any part of their answer book or objective paper or OMR Answer sheet.

3. Answers are to be marked on the OMR answer sheet following the instructions provided thereupon

4. There are 100 objective type questions in this paper. All are compulsory to all. Each question is worth ONE MARK.

5. Hand over both the question paper booklet and OMR Answer sheet at the end of the examination.

6. No additional sheets will be provided. Rough work can be done in the question paper itself/space provided at the end of the booklet.

V -20

# M.A. TELUGU : 2011

OBJECTIVE TYPE QUESTIONS ( MARKS – 100)

**క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి సరియైన సమాధానం ఉంటుంది. దాన్ని గుర్తించి O.M.R. షీట్ లో నింపండి.**

1. అమరావతీ స్తూపంలోని తెలుగు మాట ఏది

   A. అత్త B. నాగబు C. పాడి D. శర్మ

2. ప్రాఙ్నన్నయ యుగం అని దీనికి వ్యవహారం –

   A. నన్నయ యుగం B. నన్నయ తిక్కనల నడిమికాలం

   C. నన్నయ తరువాతి యుగం D. నన్నయ పూర్వయుగం

3. మార్గ దేశి కవితలను ప్రస్తావించిన కవి –

   A. నన్నయ B. తిక్కన C. నన్నెచోడుడు D. పాల్కురికి సోమన

4. పంచమవేదంగా ఇది ప్రసిద్ధం –

   A. మహాభారతం B. శ్రీమద్రామాయణం C. ఆయుర్వేదం D. భాగవతం

5. వృషాధిప శతక కర్త –

   A. యథావాక్కుల అన్నమయ్య B. పాల్కురికి సోమన

   C. మల్లికార్జున పండితుడు D. వృషభాంకుడు

6. నన్నయ కవితా లక్షణం –

   A.రసాభ్యుచితబంధం B. సూక్తివైచిత్రి C. ప్రసన్నకథాకలితార్థయుక్తి D. కథాసంవిధానం

V -20

7. "వాడిమయూఖముల్ గలుగు .........." ఈ పాదంలోని మిగిలిన గణాలు

A. భ భ ర వ B. జ జ జ ర C. న మ య వ D. స త త గ

8. నన్నయ భారతం ఈప్రక్రియ కు చెందింది –

A. పద్య కావ్యం B. నిర్వచన కావ్యం C. నాటకం D. చంపూ కావ్యం

9. ఈయనకు కృష్ణద్వైపాయనుడని పేరు –

A. వాల్మీకి B. వ్యాసుడు C. పరాశరుడు D. శ్రీకృష్ణుడు

10. రంగాజమ్మ ఇతని ఆస్థాన కవయిత్రి –

A. శరభోజీ B. రఘునాథ నాయకుడు C. విజయరాఘవ నాయకుడు D.విశ్వనాథ నాయకుడు

11. తెలుగులో తొలి కవయిత్రి –

A. తాళ్లపాక తిమ్మక్క B. మొల్ల C. గంగాదేవి D. ముద్దుపళని

12. బెండపూడి అన్నయకు శ్రీనాథుడు అంకిత మిచ్చిన కావ్యం –

A. హరవిలాసం B. శృంగారనైషధం C. కాశీఖండం D. భీమఖండం

13. ఇతడు రాధామాధవ కవిగా ప్రసిద్ధుడు

A. నందితిమ్మన B. బమ్మెర పోతన C. చింతలపూడి ఎల్లన D. పిల్లమఱ్ఱి పినవీరన

14. ఆముక్తమాల్యద వీరికి అంకిత మీయబడింది –

A. సింహాద్రి నారసింహుడు B. తిరుపతి వేంకటేశ్వరుడు

C. శ్రీరంగనాథుడు D. హంపీ విరూపాక్షుడు

15. "ఊరక కృతుల్ రచియింపు మటన్న శక్యమే" – అని అన్న కవి

A. తిమ్మన B. సోమన C. తెనాలి రామకృష్ణ D. పెద్దన

16. ఈ రామాయణం ద్విపదలో ఉంది

A. భాస్కర రామాయణం B. ఎఱ్ఱన రామాయణం

C. రంగనాథ రామాయణం D. మొల్ల రామాయణం

17. ఇది అచ్చతెనుగు కావ్యం –

A. అనిరుద్ధచరిత్ర B. యయాతి చరిత్ర C. రుక్మాంగద చరిత్ర D. వాల్మీకి చరిత్ర

18. రాయవాచకం ఈ కోవకు చెందిన కావ్యం –

A. చారిత్రకం B. పౌరాణికం C. కథాకావ్యం D. శృంగారప్రబంధం

19. "స్తుతమతి యైన యాంధ్రకవి" అని ప్రశంసను పొందిన కవి –

A. పెద్దన B. ధూర్జటి C. తిమ్మన D. తెనాలి రామకృష్ణ

20. గోవ్యాఘ్ర సంవాదం ఈ కావ్యంలో ఉంది –

A. పంచతంత్రం B. హంసవింశతి C. భోజరాజీయం D. దశకుమార చరిత్ర

21. 'వాణి నా రాణి' అని పలికిన కవి

A. పింగళి సూరన B. చేమకూర వేంకట కవి C. శ్రీనాథుడు D. పిల్లమఱ్ఱి పినవీరభద్రుడు

22. పండితారాధ్య చరిత్ర ఈ ఛందస్సు లో ఉంది –

A. ద్విపద B. రగడ C. వృత్తం D. సీసం

23. ఆంధ్ర శబ్దం ఈశాసనంలో భాషావాచకంగా ఉంది

A. అద్దంకి శాసనం B. నందంపూడి శాసనం C. బెజవాడ శాసనం D. ఎఱ్ఱగుడిపాడు శాసనం

24. తెలుగులో విజ్ఞానేశ్వరీయం అనే గ్రంథం రచించినవాడు –

A. సోమన B. పెద్దన C. కేతన D. తిమ్మన

25. పోతన ఈ కావ్యం రచించాడు

A. తారాశశాంక విజయం B. కుమార విజయం C. ప్రహ్లాద విజయం D. వీరభద్ర విజయం

26. సర్వేశ్వరశతక కర్త -

A. పాల్కురికి సోమన B. యథావాక్కుల అన్నమయ్య

C. మల్లికార్జున పండితుడు D. ధూర్జటి

27. ' దేశభాషలందు తెలుగు లెస్స ' అని మొదట అన్నవాడు -

A. శ్రీకృష్ణదేవరాయలు B. రఘునాథ భూపాలుడు

C. సి.పి. బ్రౌన్ D. వినుకొండ వల్లభరాయడు

28. రాధికా సాంత్వనమును రచించినవారు -

A. ముద్దుపళని B. రంగాజమ్మ C. రామభద్రాంబ D. గంగాదేవి

29. సింహాద్రినారసింహ శతక కర్త –

A. కూచిమంచి తిమ్మ కవి B. గోగులపాటి కూర్మనాథ కవి

C. కూచిమంచి జగ్గ కవి D. కాసుల పురుషోత్తమ కవి

30. ఆంధ్రప్రదేశ్ లో గుర్తించిన తెలుగుభాషా మాండలికాలు –

A. 3 B. 5 C. 4 D. 6

31. ఆంధ్రుల ప్రస్తావన మొట్టమొదటగా ఈగ్రంథంలో ఉంది-

A. మహాభారతం B. రామయణం C. ఋగ్వేదం D. ఐతరేయ బ్రాహ్మణం

32. కరీంనగరం జిల్లా కుర్క్యాల శాసనంలోని పద్యం –

A. కందం B. తరువోజ C. మధ్యాక్కర D. సీసం

V -20

33. తెలుగులో మొదటి వచన శాసనం ఈకాలానికి చెందినది -

A. 5 వ శతాబ్ది B. 6 వ శతాబ్ది C. 7 వ శతాబ్ది D. 9 వ శతాబ్ది

34. సంధి అనే గ్రంథాన్ని భాషాశాస్త్రదృష్ట్యా రచించిన వారు -

A. భద్రిరాజు కృష్ణమూర్తి B. గంటి జోగిసోమయాజి

C. కోరాడ రామకృష్ణయ్య D. చేకూరి రామారావు

35. ద్రావిడ భాషలకు తులనాత్మక వ్యాకరణం రచించినవారు –

A. సి పి బ్రౌన్ B. కల్నల్ మెకంజి C. జార్జి గ్రియర్సన్ D. బిషప్ కాల్డ్వెల్

36. మొట్టమొదటి తెలుగు ఛందో లక్షణ గ్రంథ కర్త -

A. మల్లియరేచన B. నన్నయభట్టు

C. అనంతామాత్యుడు D. విన్నకోట పెద్దన

37. తెలుగు భాషను జెంటూ (Gentoo) అని వ్యవహరించినవారు

A. ఆంగ్లేయులు B. పోర్చుగీసువారు C. డచ్చివారు D. అరబ్బులు

38. ఆట, పాట ఇటువంటి పదాలు వ్యాకరణంలో ఈ తరగతికి చెందుతాయి -

A. కృదంతం B. తద్ధితాంతం C. అవ్యయం D. క్రియ

39. వ్యావహారిక భాషోద్యమం ఈ సంవత్సరంలో ఆరంభమయిందంటారు

A. 1912 B. 1910 C. 1940 D. 1947

40. కావ్యాత్మ ధ్వని అని ఈయన నిరూపించాడు

A. భరతుడు B. అభినవగుప్తుడు C. ఆనందవర్ధనుడు D. జగన్నాథుడు

41. రసరాజము అని దీనికి ప్రసిద్ధి

A. కరుణం B. వీరం C. శాంతం D. శృంగారం

42. కావ్యంలో ఔచిత్యం ప్రధానమని చెప్పినవాడు

A. క్షేమేంద్రుడు B. వామనుడు C. భరతుడు D. దండి

43. భారతీయుల సంప్రదాయ కళల సంఖ్య -

A. 18 B. 64 C. 108 D. 27

44. భక్తిని రసముగా స్థాపించిన వాడు -

A. పోతన B. చైతన్యప్రభువు C. మధుసూదన సరస్వతి D. జయదేవుడు

45. "బహుళాంధ్రోక్తిమయ ప్రపంచమునఁ దత్ప్రాగల్భ్య మూహించెదన్" అని ప్రశంసించిన కవి -

A. శ్రీకృష్ణదేవరాయలు B. పోతన C.తిక్కన D. రామరాజ భూషణుడు

46. తెలుగు భాగవతం ఇక్కడ పుట్టింది –

A. రాజమహేంద్రవరం B. ఓరుగల్లు C. రాచకొండ D. హంపీ విజయనగరం

47. మల్కిభ రాముడు అని ఇతన్ని అంటారు –

A. షితాబ్ ఖాన్ B. తానీషా C. ఇబ్రహీం కుతుబ్ షా D. కులీ కుతుబ్ షా

48. శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ – ఇందులోని అలంకారం

A. లాటానుప్రాస B. ఛేకానుప్రాస C. వృత్త్యనుప్రాస D. యమకం

49. అతడు సాక్షాత్తు ధర్మరాజు - ఇందులోని అలంకారం

A. అతిశయోక్తి B. రూపకం C. ఉత్ప్రేక్ష D. అనన్వయం

50. కందుకూరి వీరేశలింగం స్థాపించిన పత్రిక పేరు -

A. స్వరాజ్య B. ఆంధ్రకేసరి C. వివేక వర్ధిని D. సుజనమనోరంజని

51. "ఏ దేశమేగినా ఎందు కాలిడినా ..... పొగడరా నీతల్లి భూమి భారతిని" .... అని కీర్తించిన వారు

A. రాయప్రోలు B. గురజాడ C. చిలకమర్తి D. జాషువా

52. "ఆకులందున అణగి మణగి కవిత కోకిల పలుకవలెనోయ్" - అని అన్నవారు

A. రాయప్రోలు B. కృష్ణశాస్త్రి C. శ్రీ శ్రీ D. గురజాడ

53. భరత ఖండాన్ని పాడి ఆవుతో పోల్చిన కవి-

A. విశ్వనాథ B. చిలకమర్తి C. గరిమెళ్ల D. వేదుల

54. గుర్వాజ్ఞ - ఇక్కడ ఉన్న సంధిపేరు -

A. సవర్ణదీర్ఘము B. అవాదేశము C. యణాదేశము D. పరరూపము

55. వీటిని త్రికము అంటారు –

A. అ ఇ ఎ B. ఆ ఇ ఈ C. అ ఈ ఏ D. ఆ ఈ ఏ

56. తెలుగు జానపద గేయ సాహిత్యం అనే పరిశోధన గ్రంథాన్ని ఈయన రచించారు –

A. బి. రామరాజు B. టి.వి. సుబ్బారావు C. ఎస్. వి జోగారావు D. నాయని కృష్ణ కుమారి

57. ఇటీవల కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన నవలా రచయిత –

A. అఫ్సర్ B. సలీమ్ C. యాకోబ్ D. మెహజబీన్

58. ఈ క్రింది వాటిలో ఒక దానిలో లేఖనదోషం ఉంది. అది -

A. నిద్రాణం B. క్రూరుడు C. శృతి D. మండపం

59. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అన్న కవి -

A. సి.నా.రె B. దాశరథి C. ఎల్లోరా D. బోయి భీమన్న

60. ఈ కిందివానిలో అతకని పాత్ర -

A. గిరిక B. శుచిముఖి C. కలభాషిణి D. వరూధిని

61. ' భావకవిని కాను అహంభావ కవిని ' – అని అన్నకవి -

A. కుందుర్తి B. ఇస్మాయిల్ C. శ్రీ శ్రీ D. పఠాభి

62. ఈ కిందివానిలో దంత్యచకారం కల పదం -

A. చతురుడు B. చాపము C. చలి D. చంపకము

63. క్రీడాభిరామంలో చిత్రించబడిన ఆంధ్రనగరం -

A. భట్టిప్రోలు B. ఓరుగల్లు C. వేంగి D. కందుకూరు

64. లలిత కావ్య రచయిత –

A. రాయప్రోలు B. కృష్ణశాస్త్రి C. వేదుల D. దాశరథి

65. విశ్వంభర కావ్య రచయిత -

A. ఎన్. గోపి B. దాశరథి C. సి.నా.రె, D. కృష్ణశాస్త్రి

66. సంవిధాన చక్రవర్తి అనే బిరుదు కలవాడు -

A. పెద్దన B. తిమ్మన C. పాల్కురికి సోమన D. నాచన సోమన

67. అచ్చిక శబ్దాలు అంటే -

A. తద్భవాలు B. సంస్కృతసమేతరాలు C. దేశ్యాలు D. ప్రాకృతభవాలు

68. తెలుగు పంచతంత్ర కావ్య కర్త -

A. విష్ణుశర్మ B.మంచెన C. బైచిరాజు వేంకటనాథుడు D. చిన్నయ సూరి

V -20

69. ఆధునిక మహాభారతం – రచయిత

A. గుంటూరు శేషేంద్రశర్మ B. కుందుర్తి C. ఆవంత్స సోమసుందర్ D. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి

70. 6 ఇంద్ర గణాలు 2 సూర్య గణాలు ఉండే ఛందస్సు పేరు -

A. రగడ B. సీసం C. మధ్యాక్కర D. తరువోజ

71. "ఏకో రసః కరుణ ఏవ" అని అన్నవాడు -

A. కాళిదాసు B. భోజుడు C. భవభూతి D. ఆనంద వర్ధనుడు

72. అభేద మూలకమైన అలంకారం -

A. ఉపమ B. అతిశయోక్తి C. ఉత్ప్రేక్ష D. రూపకం

73. వక్రోక్తి యే అన్ని అలంకారాలకు మూలం అన్నవాడు -

A. భామహుడు B. కుంతకుడు C. వామనుడు D. జయదేవుడు

74. ప్రౌఢవ్యాకరణానికి మరో పేరు -

A. ఆంధ్రలక్షణ శేషము B. త్రిలింగ లక్షణ శేషము

C. వృద్ధ వ్యాకరణము D. తెలుగు లక్షణ శేషము

75. తెలుగులో మూడుజన్మల వృత్తాంతం చిత్రింపబడిన ప్రబంధం -

A.మనుచరిత్ర B. వసుచరిత్ర C. కళాపూర్ణోదయం D. ఆముక్త మాల్యద

76. మాలదాసరి కథ ఈ ప్రబంధంలో ఉంది –

A. వసు చరిత్ర B. కళాపూర్ణోదయం C. మనుచరిత్ర D. ఆముక్తమాల్యద

77. మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి రచించిన కావ్యం –

A. ఆంధ్ర పౌరుషం B. ఆంధ్ర పురాణం C. ఆంధ్ర ప్రశస్తి D. ఆంధ్రతేజం

V -20

78. నత్కీరుని కథ వర్ణింపబడిన ప్రాచీన కావ్యం -

A. కాళహస్తి మాహాత్మ్యం B. కాశీఖండం C. శివరాత్రి మాహాత్మ్యం D. పాండురంగ మాహాత్మ్యం

79. 'మహదానందము' ఇది ఏ సమాసానికి ఉదాహరణ -

A. కర్మధారయము B. షష్ఠీ తత్పురుష C. బహువ్రీహి D. అవ్యయీభావము

80. ముక్కంటి - ఇది ఏ సమాసానికి ఉదాహరణ -

A. ద్విగువు B. కర్మధారయము C. బహువ్రీహి D. తత్పురుష

81. పినాకపాణి అనగా -

A. శివుడు B. బ్రహ్మ C. విష్ణువు D. కార్తవీర్యార్జునుడు

82. హితసూచని గ్రంథరచయిత -

A. కందుకూరి వీరేశలింగం B. సామినేని ముద్దు నరసింహం

C. వావిళ్ల రామస్వామి శాస్త్రులు D. చిలకమర్తి లక్ష్మీ నరసింహం

83. BIOGRAPHICAL SKETCHES OF DECCAN POETS అనే గ్రంథాన్ని రచించినవారు -

A. ఏనుగుల వీరాస్వామి B.అనంతపంతుల రామలింగస్వామి

C. కావలి వేంకట రామస్వామి D.వావిళ్ల రామస్వామి

84. అనుభవాలు జ్ఞాపకాలు - ఇది ఏ ప్రక్రియకు చెందిన గ్రంథం

A. లేఖలు B. డైరీలు C. కథలు D. స్వీయచరిత్ర

85. 'పాలేరు నుంచి పద్మశ్రీ వరకు' - అనే గ్రంథం రచించినవారు -

A. బోయి భీమన్న B. జాషువ C. జ్ఞానానందకవి D. కత్తిపద్మారావు

V -20

86. అంపశయ్య నవలా రచయిత -

A. యండమూరి B.నవీన్ C. బుచ్చిబాబు D. గోపీచంద్

87. ఆంధ్ర కవయిత్రులు - గ్రంథం రాసినవారు -

A. కనుపర్తి వరలక్ష్మమ్మ B. బండారు అచ్చమాంబ

C. ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ D. తల్లాప్రగడ విశ్వసుందరమ్మ

88. 'గ్యారా కద్దూ బారా కోత్వాల్' – అనే కథ రాసినవారు -

A. సురవరం ప్రతాపరెడ్డి B.బూర్గుల రామకృష్ణారావు

C.యెల్లాప్రగడ సీతాకుమారి D. వట్టికోట ఆళ్వారుస్వామి

89. నదీ పర్వతాలను నాయికా నాయకులుగా చేసి కావ్యరచన చేసినవారు-

A. నండూరి B. విశ్వనాథ C. దేవులపల్లి D. దువ్వూరి

90. తెలంగాణ పేరుతో వచనకావ్యం రచించినవారు-

A. దాశరథి కృష్ణమాచార్యులు B. సి.నారాయణ రెడ్డి

C. కుందుర్తి ఆంజనేయులు D. కాళోజీ నారాయణరావు

91. "బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి "... గేయ రచయిత -

A.సుద్దాల హనుమంతు B. గద్దర్ C. అందెశ్రీ D. బండి యాదగిరి

92. అభినవ పోతన బిరుదు కలవారు -

A. దాశరథి కృష్ణమాచార్యులు B. వానమామలై వరదాచార్యులు

C. కాశీ కృష్ణాచార్యులు D. వానమామలై జగన్నాథాచార్యులు

93. ఈ శబ్దానికి ప్రథమా ద్వితీయా విభక్తులు ఒక్కలాగే ఉంటాయి -

A. రామ B. రమా C. మరుత్ D. జ్ఞాన

V -20

94. మహర్షి: అనేదానికి సంధి విభాగం -

A. మహత్ రిషి: B. మహ్ ఋషి: C. మహ ఋషి: D. మహత్ ఋషి:

95. హాస్యబ్రహ్మ గా తెలుగువారికి సుపరిచితమైన నాటక కర్త -

A. భమిడిపాటి కామేశ్వరరావు B. రేలంగి వేంకటరామయ్య

C. చింతా దీక్షితులు D. కొప్పరపు సుబ్బారావు

96. ఊరబావి కథా సంకలన కర్త –

A. కొలకలూరి ఇనాక్ B. వేదగిరి రాంబాబు C. నవీన్ D. మధురాంతకం రాజారాం

97. శేషజ్యోత్స్న గ్రంథరచయిత -

A. ఇంద్రగంటి శ్రీకాంతశర్మ B. చల్లా రాధాకృష్ణ శర్మ

C. గుంటూరు శేషేంద్ర శర్మ D. దేవరకొండ బాలగంగాధర తిలక్

98. నూతిలో గొంతుకలు – రచయిత -

A. ఆరుద్ర B. ఆత్రేయ C. పఠాభి D. ఆలూరి బైరాగి

99. ఇది వేదాంగాలలో చేరనిది -

A. న్యాయం B. వ్యాకరణం C. ఛందస్సు D. జ్యోతిషం

100. అంటరాని వసంతం నవలారచయిత-

A. లక్ష్మీనరసయ్య B. కల్యాణరావు C. శిఖామణి D. ఆనందరావు

*******